**యౌవనం విచిత్రమైనది! అది ఒకోసారి తను రాగబోయే టీకప్పులోనే తుఫాన్ రేపుతుంటుంది!**

డిసెంబరు ముప్పై ఒకటి. అర్థరాత్రి కావస్తున్నది.

పాండిచ్చేరి నగరం చలిలో ముడుచుకుని ఉన్నది. నిర్మానుష్యంగావున్న వీధులకేసి చూస్తూ విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. టెలిగ్రాఫ్ తీగల వెంబడి మంచు బిందువులు రాలుతున్నాయి.

ఫ్రెంచి హయాంలో కట్టబడిన ఫ్రాన్సిస్ మార్టిన్ విల్లామీద రంగు రంగుల దీపాలు ధగధగ వెలుగుతున్నాయి. లోపల న్యూ యియర్ బాల్ జరుగుతున్నది. స్టేజిమీద ఆర్కెస్ట్రా దుమ్ము లేపుతున్నది. ఫ్లోర్‌లో జంటలు డాన్సు చేస్తున్నారు.

సమయం సరిగ్గా పన్నెండు గంటలయినప్పుడు హాలులో రెండు నిమిషాలపాటు దీపాలార్పేశారు. ఆ రెండు నిమిషాల చీకటిలో ఆనందరావు తన పార్ట్నరును రెండుసారు ముద్దాడారు. లైటొచ్చాక అతడు ఫ్లోర్‌లో నుండి నడిచి టేబిలు వద్ద కూర్చున్నాడు. అతని పార్ట్నరు లారా అతనికెదు ఁగా కూర్చున్నది. ఆమె కొద్దిగా అలసి వున్నది. కర్చిప్‌తో నుదుటి మీద చెమటను తుడుచుకుని. "థాంక్స్" అన్నదామె.

"నో, అది ఇరువురికి సంబంధించిన వ్యవహారం" అన్నాడు ఆనందరావు.

అతడేదో కృతఘ్నుఁయినట్లు చూస్తూ ఆమె, "సో," అన్నది.

"సో నువ్వు థ్యాంక్స్ చెప్పకుండా ఉండాల్సింది" అన్నాడతను.

"మరేం చెప్పాలి?" అనడిగిందామె.

"ఏమీ చెప్పనవసరం లేదు. మనం ఇప్పుడు ఒకరి ౕకరు ఏమి ఇచ్చుకోలేదు. అది పరస్పర వ్యవహారం" అన్నాడతడు.


అతని వాదాన్ని తునాతునకలు చేయాలనే కాంక్ష లారా ముఖంలో కనిపిస్తోంది. ఆమె ఏదో చెప బోగా రావు అడ్డు వస్తూ "మనం ఆ టాపిక్‌ను మార్చేద్దాం" అన్నాడు.

ఆమె అతనివైపు అలాగే చూస్తూ "వై?" అంది.

రావు చిరాకుగా "ఎందుకంటే మనం

# పార్టీ

డాక్టర్ కేశవరెడ్డి



ఇప్పుడు కిస్‌లోని ఎథిక్స్‌ను గురించి చర్చించుకోవడానికి ఇక్కడకు రాలేదు గనుక." అన్నాడు.

"మరెందుకొచ్చాం ?" అంది లారా.

"నువ్వెందుకొచ్చావో నాకు తెలియదు. నేను మాత్రం అందుకు రాలేదు" అన్నాడు రావు.

"సో." అందామె మళ్ళీ.

"నీకు 'సో' అనడం తప్ప మరేమీ చెప్పడం చాతరానట్టుంది" అన్నాడు రావు.

"నేనేమీ చెప్పడంలేదు. నేను అడుగుతున్నాను."

"నువ్వు అడగడమూ అయ్యింది. నేను సమాధానం చెప్పడమూ అయ్యింది."

"లేదు. నువ్వింకా సమాధానం చెప్పలేదు. నేను థాంక్స్ చెప్పడంలో తప్పేముంది ?"

"తప్పు లేదు. నేను ఫార్మాలిటీ కోసం చేసిన పనికి నువ్వు థాంక్స్ చెప్పనవసరం లేదన్నానంతే" అన్నాడు రావు.

లారా ఓసారి దీర్ఘంగా నిట్టూర్చి "ఐతే నువ్వు చేసింది ఫార్మాలిటీ కోసం చేసిన పనన్నమాట" అంది.

"లేకపోతే నీమీద నాకు ప్రేమ పొంగిపోతూందనుకున్నావా ? జగదేక సుందరి ననుకోవడం గాబోలు."

"నువ్వింత ఘాతుకుడవని తెలిసుంటే నేన్నీతో డాన్స్ చేసుండేదాన్ని కాను."

"ఆ అవకాశం నాకు రాకుండా వుండి వుంటే నేను ఏడ్చి వుండేవాణ్ణి కాను."

ఆమె కొంతసేపు నిష్ఠూరంగా అతనివైపు చూసి "నే వెళుతున్నా" అంటూ పైకి లేచింది.

అతడామె చేతిని పట్టుకుని కిందకు గుంజాడు. ఆమె టేబిలుమీద పడబోయి తమాయించుకుని నిల్చింది.

"ప్లీజ్ కూర్చో. లెమన్ సలాడ్‌కు ఆర్డరిచ్చాను. ఈపాటికి వస్తూంటుంది" అన్నాడతడు.

ఆమె మళ్ళీ కూర్చుంది.

వేదిక మీద ఆర్కెస్ట్రా కొత్త పాట మొదలుపెడుతున్నారు. కొన్ని జంటలు లేచి ఫ్లోర్ మీదకు వెళుతున్నాయి.

ఒక గళ్ళ చొక్కా అబ్బాయి ఎక్కడనుంచో వాళ్ళ టేబిలు వద్దకు వచ్చాడు. అతడు లారాను సమీపించి వినయంగా నడుం వంచి చేయిచాచి "మే ఐ ..." అన్నాడు.

లారా నీటిలో తడిసిన పిట్టవలె ముడుచుకుంటూ "నో సారీ - నేను బాగా అలిసిపోయాను-ప్లీజ్ నన్ను క్షమించు" అంది.

గళ్ళచొక్కా అబ్బాయి భారంగా నడుమెత్తి అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయాక లారా రావువైపు చూసి కనుబొమ లెగరవేసింది. రావు ఏమీ అనలేదు.

లారా సగర్వంగా, "ఈ హాల్లో నాతో డాన్స్ చెయ్యడానికి ఇష్టపడనివాడు ఒక్కడు కూడా లేడు" అంది.

రావు మాట్లాడకుండా వుండడంతో ఆమె మళ్ళీ తను ఇందాక అన్న మాటను పదాలు అటూ, ఇటూ మారుస్తూ, "నాతో డాన్స్ చెయ్యడానికి ఇష్టపడని వాడు ఈ హాల్లో ఒక్కడు కూడా లేడు" అంది.

"ఈ హాల్లో వున్న వాళ్ళంతా నువ్వొక


## మీరు నిరుద్యోగులుగా ఉన్నారా ?

అయితే వెంటనే చేరండి. 7 th class నుండి S. S. C INTER, Degree వరకు ఏ ఒక్కటి అయినను పూర్తి చేసి నిరుద్యోగులుగా వున్న విద్యార్థిని విద్యార్థులకు అగ్రికల్చరల్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఇచ్చి ఈ క్రింది ప్రభుత్వ ఉద్యోగములలో నియమించుటకు అర్హులు. ఉచిత భోజన వసతులతో ఒక్కొక్కరికి రు. 100/- స్టయిఫండ్ ఇవ్వబడును. స్త్రీలకు ప్రత్యేక హాస్టలు కలదు. ఉచితముగా టైపు, షార్టుహాండ్, టైలరింగ్, ఎంబ్రాయిడరి నేర్పబడును. Postal ద్వారాకూడా శిక్షణ కలదు. ఉద్యోగము 1. Field officer 2. Tech Asst. 3. V.D.O 4. L.D.C. అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా రు. 4/- M O ద్వారా పంపి అప్లికేషన్ & ప్రాస్పెక్టసును పొందవచ్చును.


PRINCIPAL, S. V. T. A. T. College,
Post Box No. 30, Chilakaluripet-522 616, Guntur (Dt.)



5 సంవత్సరాలు గ్యారంటీ గల మెరీ సూపర్ స్పెషల్ బంగారు కవరింగ్ నగలను 15 సంవత్సరాల పరిశోధన ఫలితంగా — భారత దేశంలో ప్రప్రథమంగా తయారు చేస్తూ, దేశమంతటా విరివిగా వి. పి. పి. ద్వారా పంపే సంస్థ. ఉచితంగా కేటలాగ్ పొంది అన్ని వివరాలు చూడగలరు. ఇందులోని సంఖ్యలు సూచిస్తూ, ఉత్తరం రాస్తే, వీ. పి. పి. ద్వారా వస్తువులు పంపబడతాయి. (వి. పి. పి. ఛార్జీలు అదనం)



MERI GOLD COVERING WORKS. (Estd: 1963)
P.O. BOX 1405, 14, RANGANATHAN STREET
T. NAGAR MADRAS-600 017 INDIA



లండన్ ఆంధ్ర సాంస్కృతిక సంఘం డాకర్ పరిపంశా." శ్రీశ్రీ గార్లను సన్మానించిన సభలో శ్రీశ్రీ ప్రసంగిస్తున్న దృశ్యం

గొప్ప అందగత్తెవని అనుకుంటున్నారు" అన్నాడు రావు.

"నువ్వు తప్ప" అన్నది లారా.

"యస్."

"మిగతా వాళ్ళకన్న నువ్వు ప్రత్యేక మని నువ్వనుకుంటున్నావు" అంది లారా.

"యస్."

"ఎంత ప్రత్యేకం?"

"చాల."

"చాల అంటే?"

"జోనాథన్ లివింగ్స్టన్ సీగల్ అంత."

"అదేమిటి?" అంది లారా.

"అదొక పుస్తకం పేరు" అన్నాడు రావు.

"ఓ తెలుసు - నేనూ చదివాను"

"చాలా మంచిది. వివరించి చెప్పాల్సిన శ్రమ తప్పించావు."

"అది గొప్ప పుస్తకమేమీ కాదు. ఒక దిక్కుమాలిన పిట్ట గాల్లో పల్టీలు కొడుతూ వుండడాన్ని గురించి రాసుకుంటూ పోయాడు రచయిత."

"ఇప్పుడు నీ కెన్నేళ్ళు?" అనడిగాడు రావు

"ఇరవై. ఏం?"

"ఇంకొక ఇరవయ్యేళ్ళ పాటు ఆ పుస్తకాన్ని అధ్యయనం చెయ్. అప్పటికి అర్థమవుతుంది."

ఆమె అతనివైపు కొరకొర చూడ సాగింది.

"నీది చెట్టిబుర్ర అని నేననలేదు. పెద్ద పెద్ద స్కాలర్లు ఆ పుస్తకాన్ని వందల సార్లు చదవడం నేనెరుగుదును" అన్నాడు రావు.

వేదికమీద ఆర్కెస్ట్రా మృదువుగా విని పిస్తున్నది. ఫ్లోర్‌లో జంటలు లయబద్ధంగా కదులుతున్నాయి. వాళ్ళలో గళ్ళచొక్కా అబ్బాయి కూడా వున్నాడు.

"ఇందాక ఆ గళ్ళచొక్కా వాడు అడిగి నప్పుడు ఎందుకు నిరాకరించావు?" అనడిగాడు రావు.

"నాకిష్టం లేదు" అంది లారా.

"అదే ఎందుకంట?"

"మొదట్లో ఒకసారి డాన్స్ చేశాను వాడితో. చాలా దుర్మార్గుడు. ఫ్లోర్‌లోకి పోగానే పేరడిగాడు. పో నీ గదా అని చెప్పాను. ఇంటి నంబరు, వీధి పేరు చెప్పమన్నాడు తరవాత...." లారా అతన్ని నానావిధాల తిట్టసాగింది

చివరికామె "మగవాళ్ళంతా ఇంతే" అన్నది.

"నేను నీ పేరుకూడా అడగలేదు."

"ఇదివరకే చెప్పావు."

"ఏమని?"

"నువ్వు జోనాథన్ లివింగ్స్టన్ సీగల్ అని."

ఇంతలో రెండు కప్పులో లెమన్ సలాడ్ వచ్చింది. వాటిని వెయిటరు టేబిలు మీద సర్దుతూ వుండగానే లారా స్పూను తీసుకుని సలాడ్ లోకి గుచ్చింది.

"నీకు లెమన్. సలాడ్ అంటె చాల ఇష్టంలా వుంది" అన్నాడు రావు.

ఆమె చటుక్కున స్పూను వదిలేసి చేతిని వెనక్కు తీసుకుంది. అరచేతులను రాసుకుంటూ "ఏమీ కాదు నేను లెమన్. సలాడ్‌ను ఎప్పుడూ లైక్ చెయ్యను" అంది.

"అలా అని తెలిసి వుంటే నేను వీటిని తెప్పించి వుండేవాడిని కాను. సారీ నిన్నడక్కుండా ఆర్డరిచ్చాను"

"ఫరవాలేదు. ఐ డోంట్ మైండిట్."

"నాకు తెల్సు నీకు ఫరవాలేదని."

"ఎందుకని?"

"ఎందుకంటే నీకు ఆకలి వేస్తున్నది గనుక."

ఆమె మారు పలకలేదు తనకు బాగా ఆకలేస్తున్న విషయాన్నిగాని. తనకు సలాడ్ బాగా నచ్చిన విషయాన్నిగాని దాచు కోవడానికి ప్రయత్నించలేదు.

కొంతసేపటి తరవాత సర్వింగ్ కౌంటర్ వద్ద నిలుచుని బీర్ చప్పరిస్తూ వున్న బట్టతల మనిషి లారాను అంత దూరంనుంచి చూసి చేయి వేవ్ చేశాడు. వాళ్ళిద్దరు పరిచయస్థుల్లా వున్నారు. లారా కూడా చేయెత్తి వేవ్ చేసింది అతడు గ్లాసును కౌంటరు మీదనే వదిలేసి లారా వైపు రాసాగాడు.

"చచ్చాం!" అంది లారా.

ఏమయిందన్నట్లు చూశాడు రావు.

"ఆ వస్తున్న మనిషి చూడు. తనతో డాన్స్ చెయ్యమని నన్ను పీడిస్తాడు" అని ఆమె 'ఈ గండం తప్పించు' అన్నట్లు రావువైపు చూసింది.

"ఏం చెయ్యమంటావు?" అన్నాడు రావు.

"అతడొచ్చేటప్పటికి జోరుగా ఊపిరి తిరగకుండా ఏదైనా నాతో మాట్లాడుతూ వుండు. అతడే వచ్చిన దారి పట్టుకుని వెళ్ళిపోతాడు" అంది లారా.

బట్టతల మనిషి టేబిళ్ళ వరసలను దాటుకుంటూ ఇటే వస్తున్నాడు

"కమాన్ మొదలుపెట్టు" అన్నది లారా ఆతురతతో.

"ఊపిరి తిరగకుండా మాట్లాడే ఆర్ట్ నాకేం పట్టలేదు కావలిస్తే నువ్వే మాట్లాడుకో" అన్నాడు రావు

ఆమె ఒకసారి బుసకొట్టి "ఆల్‌రైట్. నువ్వేదైనా అడుగు" అంది.

"ఏమడగమంటావు?"

"ఏదైనా అడుగు. నీ నోటికొచ్చింది అడుగు. కమాన్. నా పేరడుగు."

"నీ పేరేమిటి?"

"నా పేరు లారా. లారా సదానందం. నేను పుటిపెరిగింది పాండిచ్చేరిలోనే. మా యిలు రంగ పిళ్లై వీధిలో వుంది. ఇంటి నంబరు ఒకటి."

"ఆ దిక్కుమాలిన ఇంట్లో ఇంకెవరున్నారు?"

ఆమె ఒళ్ళు ఒకసారి బుసకొట్టి కోపంగా "దిక్కుమాలిన ఇంట్లో ఎవరుంటారు. దిక్కుమాలినవాళ్ళే వుంటారు. నీకు బుద్ధిగా మాట్లాడడం బొత్తిగా చాతకానట్టుంది నీ దగ్గర కూర్చుని మాటలు పడడంకన్న అతనో డాన్స్ చేయడం మేలు" అంటూ పైకి లేవబోయింది.

అతడామె చెయ్యి పటుకుని, "నాలుక జారి అన్నాను. ఐ డోంట్ మీన్ ఎనీథింగ్" అంటూ ఆమెను కూర్చోబెట్టి, "మీ వీధిలో మీ యిల్లే మొదటి ఇల్లులా వుంది" అన్నాడు.

"నంబరును బట్టి ఎవరైనా అలాగే అనుకుంటారు. కాని నిజానికి ఆ వీధిలో మాదే చివరి యిల్లు. ఈ మునిసిపాలిటీ వాళ్ళు అవకతవక మనుషులు. వీధి చివర నుంచి ఇళ్ళకు నంబర్లిస్తూ వచ్చారు. మా ఇంట్లోంచి చూస్తే పాత హార్బరు కనిపిస్తుంది. ఇప్పుడక్కడ హార్బరు లేదులే. సగానికి కూలిపోయిన పియర్ మాత్రం వుంది. 1934లో పెద్ద తుఫాను వచ్చి హార్బరును ధ్వంసం చేసింది. ఆ తుపాను వల్ల కలిగిన భీభత్సం ఇంగ్లీషువాళ్ళు ఈ టౌనును ఆక్రమించుకున్నప్పుడు కూడా జరగలేదట. సముద్రపు నీళ్ళు బీచిని దాటుకుని ఇళ్ళలో కొచ్చేశాయట.

బట్టతల మనిషి వాళ్ళ టేబిలుకు అల్లంత దూరాన నిలుచుని దారితప్పిన వాడిలా అటూ, యిటూ కొంతసేపు చూసి వెళ్ళిపోయాడు. అతడలా వెళ్ళిపోగానే లారా తన కథనాన్ని ఆపేసింది.

"మళ్ళీ?" అన్నాడు రావు.

"....  ....  ....  ...."

"మళ్ళీ?"

"అతడు వెళ్ళిపోయాడు."

"తుఫాను వస్తే ఏమయింది?"

"అతడు వెళ్ళిపోయాడు."

"నువ్వు చెప్పేది వింటున్నది నేనా? అతడా? తుఫాను వస్తే ఏమయింది."

"ఏమయింది? వచ్చినట్టే వెళ్ళిపోయింది."

"నేనొకటి చేయాల్సింది."

"ఏమిటి?"



"కళాసాగర్" సాంస్కృతిక సంస్థ ఇటీవల మద్రాసులో నిర్వహించిన "తెలుగు నాటక శత జయంతి" ఉత్సవాల్లో రంగస్థల నటుడు, రచయిత శ్రీ ఆర్. వి. చెలం రచించిన "మళ్ళీ గాంధీ పుట్టాలా?" కృతిని శ్రీ పి. వి. రమణయ్యరాజాకు సమర్పించినప్పటి చిత్రం

"అతడొచ్చినప్పుడు నువ్వెవరవో ఎరగనట్లు కూర్చొని వుండాల్సింది."

"అతడంటే నీకు జాలికాబోలు" అంది లారా.

"కాదు. నిన్న వాడి నెత్తిన కొట్టి పీడ వదిలించుకుని వుండే వాడిని" అన్నాడు రావు.

ఆమె మారుమాట్లాడకుండా లేచి, "నే వెళుతున్నా" అంది.

"అంత తొందరెందుకు? బిల్లు రావడానికి ఇంకా చాలా టైం అవుతుందిలే" అన్నాడు రావు.

అతడు చేయిపట్టి లాగవలసిన అవసరం లేకుండానే ఆమె టపీమని కూర్చుంది.

వాళ్ళ వెనకనున్న టేబిలువద్ద నలుగురు స్టూడెంట్స్ కూర్చుని వున్నారు. వాళ్ళు పెద్ద గొంతుకలతో మాట్లాడుకుంటున్నారు. వద్దనుకున్నాగాని వాళ్ళ మాటలు చెవిన పడుతున్నాయి వాళ్ళు వేశ్యలను గురించి. వేశ్యా గృహాలను గురించి మాట్లాడుకుంటున్నారు. రావు తన కుర్చీని అటువైపుగా తిప్పుకుని కూర్చుని వాళ్ళను చూడసాగాడు.

"ఇక చూసింది చాలు. ఇలా తిరుగు" అంది లారా.

రావు తల తిప్పుకోలేదు.

"వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో నీకు అర్థమవుతున్నదా?" అనడిగింది లారా.

"నాకూ ఇంగ్లీషు తెలుసు" అన్నాడు. రావు.

"సిగ్గువెయ్యటం లేదూ నీకు?"

రావు తల తిప్పి ఆమెవైపు చూసి "నువ్వు వింటున్నావు కావా? నీకు వెయ్యటంలేదూ సిగ్గు" అని మళ్ళీ అటు తిరిగి కూర్చున్నాడు.

ఆ నలుగురు స్టూడెంట్లు బిగ్గరగా మాట్లాడుకుంటున్నారు. హాలులోని చాలా మంది తలలు తిప్పి వాళ్ళవైపు చూస్తున్నారు.

"దాని పేరు శారద. కొత్తగా వచ్చిందిరా. హైస్కూలు పిల్ల. ఇంటర్మీడియెట్ రాసయిందిట."

"ఈ ముండలందరూ హైస్కూలు పిల్లలే. అందరూ చదువుల సరస్వతులే. వీళ్ళు చెప్పేవన్నీ అబద్ధాలే రా."

"ఈ పిల్ల అలాంటిది కాదురా. కావాలంటే ఇదిగో చూడు. ఇంగ్లీషులో సంతకం కూడా చేసింది."

"అరె! వది రూపాయల నోటు పైన సంతకం చేసిందేమిటి?"

"సంతకం చేసి జ్ఞాపకార్థంగా వుంచుకోమని ఇచ్చింది. దానికి నేను అంతగా నచ్చానట"

"ఎందుకో."

"ఎందుకా—" అని ప్రారంభించి అతడు అసభ్యకరంగా మాట్లాడసాగాడు.



"త్రిపుర కథలు" ఆవిష్కరణ సందర్భంలో (ఎడమనుండి) శ్రీ భైరవయ్య, శ్రీ వాకాటి పాండురంగారావు, ఆవిష్కర్త శ్రీ సైమల్, అధ్యక్షుడు శ్రీ కాళీపట్నం రామారావు, శ్రీ అబ్బూరి గోపాలకృష్ణ

వాళ్ళ టేబిలు మీద కొన్ని సీసాలు, గ్లాసులు అడ్డదిడ్డంగా పడివున్నాయి.

ఇంతలో వెయిటరు దారి చూపుతుండగా హాలు మేనేజరు నేరుగా స్టూడెంట్లవద్ద కొచ్చాడు.

టేబిలుమీద పడివున్న బాటిల్సును చూపుతూ మేనేజరు, "ఏమిటిదంతా?" అన్నాడు.

ఆ నలుగురిలో ఒకడు తిమ్మిరెక్కిన నాలుక తడబడుతుండగా "సీసాలు, ఖాళీ సీసాలు" అన్నాడు.

"ఇవి మీకు యెక్కడివి?" అనడిగాడు మేనేజరు.

"కొన్నాం."

"ఎక్కడ?"

"స్టేషను వెనక ఎస్కిమో బార్‌లో."

మేనేజరు నడుంమీద చేతులు పెట్టుకుని, "మీరు నలుగురూ ఒక్కొక్కరు ఐదు రూపాయలు ఫైను కట్టండి. లేకుంటే ఈ టేబిలు తీసేస్తాం" అన్నాడు.

వాళ్ళు నలుగురూ కనుబొమ్మలు ముడి వేస్తూ ప్రశ్నార్థకంగా చూడసాగారు. చివరి కొకడు "ఫైనా? ఎందుకు? మేమిప్పుడేం తప్పుచేశాం" అన్నాడు.

"బయట డ్రింక్సు కొని లోపలికి తెచ్చారు. అలాంటివి ఇక్కడ అలౌ చెయ్యం" అన్నాడు మేనేజరు.

"వుయ్ ఆర్ సారీ. మీరు అలౌ చెయ్యరని మాకు తెలియదు. మాకెవరూ చెప్ప లేదు తీసుకొనుంటే గుమ్మం దగ్గర ఎవరూ అభ్యంతరం చెప్పలేదు."

"ఇప్పుడు చెబుతున్నాం దయచేసి ఫైన్ కట్టండి."

"జరిగిపోయినదానికి సారీ చెప్పు కున్నాంగదా. ఇంకేం కావాలి మీకు."

"ప్లీజ్ నన్ను ఇబ్బంది పెట్టకండి. మిమ్మల్ని వదిలిపెట్టానంటే తరవాత అందరూ అలాగే చేస్తారు. అప్పుడు నేను ఎవరికీ సమాధానం చెప్పలేను." అని మేనేజరు సైగచేశాడు. వెంటనే ఐదుగురు బౌన్సర్లు వచ్చి టేబిలు లాగివేయడానికి ప్రయత్నించారు. బౌన్సర్లకు, స్టూడెంట్లకు దొమ్మీ ప్రారంభమయింది.

"తగినశాస్తి జరిగింది." అన్నాడు రావు.

"పాపం ఎవరో ఈ ఊరికి కొత్త వాళ్ళలాగ వున్నారు" అంది లారా.

"కొత్త వాళ్ళేమీ కారు. ఈ వూరి వాళ్ళే."

"నీ కెలా తెల్సు?"

"వాళ్ళు మెడికల్ కాలేజి స్టూడెంట్స్. పోయిన చోటల్లా ఏదైనా గలాటా చేయ కుండా వుండరు" అన్నాడు రావు.

"తప్పంతా ఈ ఆర్గనైజర్సుదే. వీళ్ళు రూల్సన్నీ తలకాయల్లో పెట్టుకుని అంద రికీ అర్థమవుతాయనుకుంటే ఎలా?" అంది లారా.

"రూల్సు అర్థమైనా, కాకపోయినా వాళ్ళు అలాగే చేస్తారు. ఇప్పుడు ఇరవై రూపాయలు పారేస్తే అంతా సర్దుకు పోవునుగదా. వాళ్ళు పని చచ్చినా చెయ్యరు" అన్నాడు రావు.

"నువ్వు విషయం తెలియకుండా మాటాడుతున్నావు. ఇప్పుడు సమస్య ఇరవై రూపాయలు కాదు - ఆత్మగౌరవం (సెల్ఫ్‌రెస్పెక్టు)" అంది లారా.

"అదే అంటున్నాను. వాళ్ళకది ఎలాగూ లేదు గనక ఆ ఫైన్ చెల్లించేసి ముఖం కాపాడుకోవల్సింది."

"ఇరవై రూపాయలంటే ఇరవై పెంకు బిళ్ళలైనట్లు మాట్లాడు తున్నావు."

"డ్రింక్స్ కొనడానికైతే."

"అది వాళ్ళిష్టం."

"ఇది వీళ్ళిష్టం."

"ఆ మేనేజరు నీకు మామ అయినట్లు మాట్లాడుతున్నావు" అంది లారా దెప్పు తున్నట్టు.

"నువ్వూ మాట్లాడుతున్నావు. ఆ నలుగురూ నీకు...." రావు మధ్యలోనే ఆగి పోయాడు.

"ఏమిటన్నావు?" అంది లారా.

".... .... ...."

"ఏమిటన్నావు?"

"నేనేమీ అనలేదు."

"ఏదో అనబోయావు" అందామె కంఠం పెంచి.

"ప్లీజ్ గట్టిగా అరవకు. మనం పరస్పరం ఈ పూటే పరిచయమయ్యాం. ఇంతలో కీచులాడుకోవడం బాగలేదు."

"నువ్వు ఏమిటి అనబోయ్యావు చెప్పు. లేకుంటే వెళ్ళిపోతా" అంటూ లారా పైకి లేచింది.

"వెళ్లు. ఇప్పటికి ముచ్చటగా మూడు సార్లన్నావు- వెళ్ళు." అని రావు పైకిలేచి పెద్ద పెద్ద అంగలేసుకుంటూ దొమ్మీ జరుగుతున్నవైపుగా సాగిపోయాడు.

●

అంకితం :

'పాండిచ్చేరి' నగరానికి

— రచయిత

